

# నేను-మాఆవిడ

నందివాడ వెంకట్రామయ్య

మేడమీద గదిలో కూర్చుంటే ఎదురింటి వారి దొడ్లో ఎత్తుగా ఎదిగిన కొబ్బరిచెట్టు కాయలు మరీ ఈమండు వేసంకాలంలో ఆరగా ఆరగా మంచినీళ్ళతో గొంతు తడుపుకుంటున్నా—ఆ చెట్టు కాయలు ఎదురుగా కనిపిస్తోంటే ఎగిరి గంతేసి కోసుకొచ్చి బొళ్ళంలో నీళ్ళు గట గటా తాగాలనిపిస్తుంది. అంత తాగాలని వుంటే బజార్లో పావలా డబ్బులు పారేస్తే ఫస్టుక్లాస్ కొబ్బరినీళ్ళు కోరుకున్నన్ని—కానీ అదేమిటో దృష్టికి పట్టిన దోషం—ఎదురింటివారి దొడ్లో కాయలమీదే పడుతుంది. పోనీ ఏదో వేసంకాలం కంటికెదురుగా కనిపిస్తోంటే అలా అనిపించటం సహజమని సరిపెట్టుకుందా మనుకుంటే——ప్రక్కింటి వారి దొడ్లో మరీ మా కిటికీ వరకూ పెరిగిన జామచెట్టు. 'అయితే నావంక ఎందుకు అంత ఇదిగా చూస్తావ్?'' అని వెన్ను తట్టి ప్రశ్నవేసింది.

'అయినాసరే—పువ్వులా విరాయికొంప దొడ్లో పుట్టి పెరిగిన సన్ను అదేపనిగా అలా చూడటం బాగుండదు—కావాలంటే కాండబ్బు పారేసు కుంటే బజార్లో దొరుకుతాయి జామకాయలు.' అలా చూడటం తప్పన్నట్లు సిగ్గూహామాటంగా మందలించింది. తలపూపుతూ, ఇకపై చూస్తే ఏమీ చేస్తానన్నట్లు—

నేను చెయ్యటంలో తప్పేమిటి?— అలా వెయ్యమని పురాణాలే ఘోషిస్తున్నాయి—కాకపోతే పాల సముద్రమీద సవళించే విష్ణువు కృష్ణావతారంలో అదేంబుద్ధి? ఆ కొంపలో ఆకొంపలో దూరి......కాబట్టి అది సహజం—అందుకనే పొరుగింటి పుల్లకూర రుచి అన్న రహస్యం మన పెద్దవాళ్ళు ఎప్పుడో కనిపెట్టేశారు, నవయుగంలో ఆటంబాంబు కనిపెట్టినట్టు. అని గొంతెత్తి ఏకాంతంలో అదో ధోరణిలో అది మా కాంతామణి మేడమీద గదిలోకి కాఫీ పట్టుకొచ్చే వేళ్ళని మరిచిపోయి—వాగేస్తున్నా—.

వచ్చి నిలబడి వుంది గాబోలు 'ఎవరితో ఏక ధాటీగా వాదిస్తున్నారు?' అనేవరకూ నాకు తెలియదు.—

'ఆ! మరెవరితోనూ గాదు జామచెట్టుతో'

'మీ మాటలన్నీ మరీ కాశీమజిలీ కథల్లోకి మల్లే వుంటాయి!—అయినా చెట్లతోనూ పుట్లతోనూ మాట్లేమిటి—మీరంత మాట్లాడాలంటే కొంపలో మేమున్నాంగా'

'ఆ విషయం నీకు చెప్పినా అర్థమవదు—చెట్లతోనూ, పుట్లతోనూ మాట్లాడటం వస్తే ఎంత ఆనందంగా వుంటుందో నీకేంతెలుసు—ఆభాష వస్తే చెట్లు చెప్పేది మనం వినటం—మనం వాటికి చెప్పటం.

''కాస్త ఎలగా బలవం తెప్పిస్తుంటూ కాస్త నాక్కూడా నేర్పుదురూ ఆభాష,—పతికెపాటా!' అని హేళనగా, అనలేదు—సీ 'ఆ మామహ భాష ఏమిటా' అన్నంత ఇదిగా అంది.

'సరేలే ఆభాష నీకు నేర్పితే వేళ్ళకింత కాఫీ కలిపివ్వటం మానేసి నువ్వూ చెంబులూ తప్పాలాలూ, కుంపటీ పొయ్యిలతో మాట్లాడుతూ కూర్చుంటావు—ఎద్దు కొంతకాలంపాటు అలానే వుండు.'

అదికాదు మీ ఊటలు విషయం—ఆభాష చెవితే ఆచెట్ల ఎడిగి సిరి మేడమీద గదిలో కూర్చుని చేసె 'ఎట్టంతా వినుక్కుంటూనే. అయినా ఏమిటి చెప్పండి ఒకళ్ళచేత ఎదిమాట్ల చెప్పించు కోవటం. ఇవ్వాళ ఎదురింటివారి లక్ష్మి వాళ్ళమ్మ గారు పిండిజల్లి డప్పుమన్నారని పంక పెట్టుకొని కప్పపడుతుందేమోనని మాట వరసకి చెప్పినట్టుచే మళ్ళా చెప్పిపోయింది. కూర్చునేవారు కాస్త తలుపు వేసుకొని కూర్చోకూడదు—'

కాఫీలో వేడిలేకపోయినా మాఆవిడ చెప్పటి మాటలతో కాఫీకి వేడిపుట్టుకొచ్చింది. ఎదురింటి వాళ్ళు చెప్పుమన్నారుట—అసలు పట్టుకున్న అనుమానం తనకి—. కాఫీ అన్నా త్రాగనీయకుండా కిటికీ రెక్కలతోసహా వేసేస్తోంది.

'అదేమిటి తలుపులు అలా బిగిస్తున్నావు'

'చాల్లెండి మీవేషాలు'

'వేషాలేమిటి! తలుపు తీసి కూర్చుంటే ఏం—బిగించుకునేందుకేనా కిటికీలూ దర్వాజాలూ కొంపకు బిగించుకుంది—గాలి గ ా అక్కర్లా తియ్య—తయ్యమంటే—'

'అదికాదండి! ఎటుచూసినా పెళ్ళికాని పిల్లలు—ఊ......'

'ఏం? పెళ్ళిగాని పిల్లలయితే!'

'అబ్బ అదికాదండి — ఎదురింటివారు సాయంత్రం వారి డాబామీద కాస్సేపు గాలికని కూర్చుందామనుకుంటె ఎదురుకుండా మీరు కూర్చుంటె...'

'అయితే నేనేం చేస్తాను?'

'ఏం చేస్తారా! మొన్న చేసింది చాలు—అయినా మీకథలకు వాళ్ళమ్మాయి తప్ప మరెవరూ దొరకలా—పోనీ వ్రాస్తే వ్రాశారు కథ పేరు కూడా 'ఎదురింటివారి అమ్మాయని పెట్టాలా సొద్యం—అయిన మంచివాడు కాబట్టి సరిపోయింది—లేకపోతే......'

'చాల్లెండి ఈ ఊరు కాబట్టి సరిపోయింది—ఇదే వ్యవహారమయితే —'

'చాల్లె సంతోషించారు—మీపుణ్యాత్ముల్లు—అవుట్లో కూర్చుంటే కలానికి కథ వ్రాయటం కూడా వస్తుందీ?'

'మీవూరు వుందిగా—ఏడాదికి ఏడుమైళ్ళ దూరంలో — మనమేం వెళ్ళిరించుక్కర్లా!

'ఇక చాల్లెగాని నిప్పువెయ్య—ఇప్పుడే కాఫీ త్రాగాలి—సిగరెట్టు కాలుకోవాలి —'

'సిగరెట్టు కాలుకునేందుకు నేనేమడ్డం—కాల్చుకోండి -ఇదుగో వచ్చా— '

'ఇలా యియ్య—నిప్పు ఇక్కడున్నుంచి కథ ల్పుం పు— అయితే వాక్కుండా కూర్చో—'

'ఎందుకు? నేనంటే మీకంత చిరాగ్గా వుంటె—'

'నువ్వు కాస్త ఆభాష మానేసి కూర్చుంటే లక్షణంగానే వుంటావు—కూర్చో'

'నాకొచ్చిన భాషఅదీ—నవ్వేం చెయ్యమన్నారు

'అడుగో వస్తోంది మళ్ళా—వదిలెయ్యి

'ఇవ్వా ఏమిటండీ!' గభాలున నవ్వేసింది. ఇంతవరకూ స్టేజిమీద యాక్టర్లల్లే ముఖం మీద కుక్కుకున్న కోపాన్ని గభాలున వెళ్ళగక్కి'

'అలా నవ్వావ్! బాగుంది—ఇహ చెప్పు' ఏదో తేలిగ్గా కనబడితే బుగ్గమీద చిటికవేశాను. అంత లోనే మళ్ళా అభినయం పట్టింది, ఉగ్రముద్రని.

'ఆడలక్షణం పొమ్మంటే ఎలాపోతుంది.'

'అవును. ఆడవాళ్ళకు ఆడ లక్షణాలు వుండక పోతే మొగ......'

'ఒక్కొక్కరోజు నీధోరణి చూస్తోంటే సందేహమొస్తుంటుంది'.

'చాల్లెద్దురు—ఇక మీరా కథలు వ్రాయటం మానేసెయ్యండి— ఒకవేళ్ళ వ్రాసేట్టయితే నామీద వ్రాయండి కాని—అలా అయిన వాళ్ళ మీదా, కాని వాళ్ళమీదా—'

'సరేలే—నీమీద కథవ్రాస్తే తిరుగుటపాలో తిరిగి వస్తుంది. ఆ కథల గొడవ నీకెందుకు గానీ—అయినా పొరుగింటి పుల్లకూర రుచన్నారు. ఇంటి వైద్యుడ్ని వద్దన్నారు. చూశావ్—లోక సత్యం!'

'వ్రాసే తెలివి వుండాలిగానీ...వ్రాసుకోలా వారి సొంత కాంతాన్ని గురుంచి—

'ఆ ఇల్లాలి లక్షణాలు ఏకొద్దిగా నీలోవున్నా అతిశయోక్తి అలంకారాలు గుప్పించి ఇంతని అంత చేసి ఎన్ని కథలైనా వ్రాసి వుండేవాడ్ని.'

'సర్లెండి — పిచ్చిఇల్లాలు ఆవిడకాబట్టి వూరుకుంది—నన్నల్లా పేపర్లోకి ఎక్కిస్తే మా నాన్నకు ఇవ్వాళ్లే వుత్తరం వ్రాస్తాను.'

. 'మీనాన్నకా—వద్దు వద్దు అపని చేయకు— పోనీ....మీనాన్న మీదే వ్రాసేస్తే—.' వ్రాయండి—రేపు పండక్కి రమ్మని పిలిచాడు కూడాగా—పండగనాడూ....'

'కొత్త బట్టలు కొనిపెడతాడు'

'ఆ — ఆ — వ్రాయండి—కట్టుకుందురు గాని'

'పోన్లే ఎందుకొచ్చింది వ్రాయన్లే—'

'అయినా చూస్తూచూస్తూ మేనమామ కూతుర్ని ఎవడు చేసుకోమన్నాడు. చేసుకున్నాను —అనుభవిస్తున్నాను'

'ఏం? ఏమైందని మీరంత అనుభవించ టానికి.'

'చాలదు — కర్మకాలి పిల్లనిచ్చిన మామ మేనమామ అవబట్టేగా—మీ నాన్నకుకూడా ఏణకవలసిన ఖర్మపట్టింది—అయినా ఈయన పెద్దరికమేమిటో నాకర్థంకాదు—'

'మీ గొప్పతనం నాకు అర్థంకానట్లు'

'అవును నీకెలా అర్థమవుతుంది—నేనెంతెంత మహత్తర విషయాలు వ్రాసినా కూటికిగుడ్డకి ముడిపెట్టి విలువకడతావ్—

'అదికాదండీ! నేనంటే మీకుకోపం వస్తుంది గానీ—ఇంట్లో ఏవిషయం పట్టించుకోకుండా కథలు కాయితాలు కవిత్వంతో మీరిక్కడ నిద్రాహారాలు మరచికూర్చుంటోంటే ఎలా చెప్పండి— మీరు బి.ఏ. ప్యాసయ్యింది యిందుకేనా— మీకు మానాన్న అన్నారని కోపమేగానీ—ఆయన నానా అవస్థపడి చదువు చెప్పిస్తే మీరు ఉద్యోగం చెయ్యకుండా—'

''ఊ—ఊ — మళ్ళా మొదలు పెట్టావూ హితబోధ కాస్త మితం చెయ్యి—'

'ఇహ—అంతే—! ఆమాట అంటారనికూడా నాకు తెలుసు—తెలిసినా గట్టిగా అడగదల్చు కొన్నా—'

'ఏమని?'

'ఏమనేముంది—మీరు చేసే దానికేమైనా ప్రతిఫలం వస్తోంటే అనుకోవచ్చు—రాకపోగా శ్రమా—కాగితాల ఖర్చు మిగులుతోంది. దీనివల్ల ప్రయోజనమేమిటి చెప్పండి.'

'దీనివల్ల ప్రయోజనమేమిటని అడుగు తున్నావా—నా రచనలతో అనేక హృదయాలకు ఆనందం కలిపిస్తాను. సమాజాన్ని వికాసవంతం చేస్తాను. అనేకమంది హృదయాలలోని అమానుషత్వాన్ని దూరంచేసి మానవత్వాన్ని రూపొందిస్తాను. ఇదే నాకృషి ఫలితం. ఆ ఫలితమే నాఆత్మకు సంతృప్తినిస్తుంది. నా ఆత్మ



సంతృప్తికి మించింది నాకు మరొకటి లేదు. ఈ సంతృప్తి అనేకమంది అనేక విధాలుగా పొందుతారు. నేను ఈవిధంగా పొందగలను గాబట్టి ఇలా చేస్తున్నాను. నేను ఎలా బ్రతుకుతానా అనే ఆలోచన నాకు ఎప్పుడూ రాదు. ఎలా బ్రతికినా పరవాలేదు.'

'మీరు బ్రతకటమే కాకుండా—తెచ్చిపెట్టుకున్న బాధ్యత తప్పదుగా—నన్ను కూడా బ్రతికించాలాయె.' పెద్దలిచ్చిన మాన్యాలేమైనావుంటే మేస్తూ వ్రాస్తూ కూర్చోవచ్చు—'

'అంతస్థుల మీద అంతస్థులు కట్టి కూర్చునేందుకు తాతలు మిగిల్చిన మాన్యాలుగాని, ఎదుటివాళ్ళ నోళ్ళుగొట్టి సంపాదించే తెలివితేటలు గానీ లేవని నన్ను నువ్వు పరిపరివిధాల పదేపదే నిందించకు. నాకున్న అస్థిల్లా ప్రకృతిలో విలీనమైన ఆ అందాన్ని ఆస్వాదించి ఆనందింపగల మనస్సు ఒక్కటే-చేతనైతే నువ్వుకూడా ఆ అంతస్థుకి రా నువ్వు అస్థితిని అర్థంచేసుకుని నామదిని మెచ్చుకొనగలిగితే అదే నాయెదలోని మెదిలే మధురానుభూతి. ఆనాడే నిన్ను పెండ్లాడినందుకు నాజీవితం ధన్యమనుకుంటాను— ...నాభావాలను రెక్కలుగా చేసుకొని అనంతమైన ఆకాశంలో అపురూప సౌందర్యరాసి ప్రకృతి మాతను సందర్శించి పరవసించే నన్ను సామాన్య సమస్యలను గుర్తుకు తెచ్చి దిగజార్చకు.'

'నేను మీఉన్నత మనస్సును అర్థంచేసుకోగలను. నేనూ మీఅంతస్థుకి చేరాలని అహర్నిశలూ యత్నంచేస్తూ వుంటాను. కానీ నామనసు అనేకత్వంగా కనుపించే ఈప్రాపంచకాలోచనలలో చిక్కుకుపోతోంది. మీరు చెప్పే అనేకత్వంలోని ఏకత్వాన్ని గ్రహించి సంతృప్తి చెందలేక పోతున్నాను.

'చెప్పానుగా—అనేకమంది వివిధ వివిధ విధాలుగా ఆ ఆనందాన్ని పొంది సంతృప్తి చెందుతారు. కొందరు లెక్కకు మించిన డబ్బును సంపాదించుకోవటంలో—మరి కొందరు అత్యంత కీర్తిని సంపాదించుకోవటంలో—ఇంకొందరు ఆ ఆనందాన్ని అనుభవించటకోసం మస్తుగా త్రాగటంలో పొందుతారు. వీరందరూ పొందేది ఆనందమనేది ఒక్కటే.

ఈ ఆనందాన్నే కొందరు అనంతమైన విద్యను అభ్యసించటంలో—సమాజానికి తన సర్వస్వాన్ని అర్పించటంలో—ఈసృష్టి సౌందర్యంలో లీనమై తన్మయత చెందటంలో ఆ ఆనందాలను భూతిని పొంది తరిస్తారు....'

'అలాగే మీరు కవిత్వం వ్రాయటంలో——నాటకాలు వేయటంలో—పుస్తకాలు చదవటంలో సంగీతం పాడటంలో—.....ఏమో బాబూ—నాకర్థమవ్వదూ—మీ ఉపన్యాసధోరణి. ఆనందం మాట అలా వుంచి ఈ పూట అన్నంలోకి ఏంచెయ్యమంటారో చెప్పండి. వెళ్ళి వంట మొదలుపెట్టుకోవాలి.'

'అయిందీ! ఆకాడికి అడగటం దేనికి—'

'—ఊ— చెప్పండి ఏం చెయ్యమంటారో'

'ఏదో ఒకటి చెయ్యి'

'అబ్బా చెప్పండి ఏం చెయ్యమంటారో'

'అబ్బబ్బ! ఇందుకు కూడా నన్ను విసిగించాలా ఏదో వున్నదేదో చెయ్యి—'

'ఏంచెయ్యమంటారో చెప్పండి — ఇప్పుడు చెప్పరు. ఆనక అన్నం దగ్గర విసుక్కుంటారు. ఇది చేయకపోతే అది చేయకపోయావా అంటూ—అదేమిటో ఇప్పుడే చెప్పరాదు—'

'అనన్లే ఏదో ఒకటి చెయ్యి'

'సరే అయితే—రెండు బీరకాయలున్నాయి పొద్దున కూరొండగా—ఆ రెండూ కాలేసి పచ్చడిచేసి, చారుపెడతా—సరేనా—'

'ఆ అలాగే చెయ్యి'

'సరిగా చెప్పండి—మళ్ళా పుస్తకం తీశారు'

'ఆ — అలాగే అన్నానా వెళ్ళు—'

'తలుపు తగ్గరేసి వెడుతున్నా!

'ఊ— '

'ఏమండోయ్!....'

'మళ్ళా వచ్చావేం?'

'మల్లెపూలు వచ్చాయండి.'

'ఊ — ఇదుగో అణా—'

'అణాకాదు అణన్నరట వంద.'

'అర్థనా లేదే — వచ్చినన్నే తీసుకో—వెళ్ళు'

'— —'

'ఇదుగో కొని యిలా తీసుకురా.'

'ఆ —.........'

'ఇవిగో నండి'

'ఏవి?'

'అప్పుడే చెండుకట్టి ఎలా పెట్టుకున్నావ్'

'మధ్యాన్నమే కొన్నానండి — డబ్బుకి ఆనక రమ్మన్నాను—ఇప్పుడు వచ్చాడు'

'ఆ అ: — మధ్యాన్నమే కొన్నావన్నమాట—మరైతే ఇంకో అర్థనా ఇవ్వవద్దు'

'ఇచ్చానులెండి—పొద్దున బీరకాయలవాడు తిరిగిచ్చిన అర్ధనా నాదగ్గరే వుంది.'

'ఎంత అందంగా వున్నాయ్ మల్లెపూలు ఇవ్వుంటే అన్నంకూడా అక్కర్లేదనిపిస్తుంది.'

'ఉంటాయి వుండవూ—మల్లెపూలు ఒక్కటే అందంగా వుంటాయి మీకు.'

'మల్లెపూలు ఒక్కటేం! నువ్వూనా—భగవంతుడు ఈమల్లెను సృష్టించినందుకు చెప్పుకోవాలి—అందానికి అందం — అందానికి మించిన పరిమళం—'

'వంట చేసుకోవాలి వెడుతున్నా'

'ఉండు — కాసేపు కూర్చో'

'సర్లెండి — మీకేం — వంటెలా అవుతుంది'

'ఈపూట భోజనం లేకపోయినా పరవాలా'

'ఆ — భోజనం వేళ్ళే వరకూ పరవాలా—'

'ఇదుగో నేనూ వస్తున్నా'

'వద్దు మీరు మాట్లాడుతుంటే వంట కుదరదు— ఇక్కడే వుండండి ఒక్క నిముషంలో చేసి పిలుస్తా'

''అంతవరకూ?'

''ఈకథ చదువుకోండి'

చదివేశాను!'

'మళ్ళా చదవండి.'

*



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యన గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు. వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకసాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము. వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (A. W. 13) Jullunder City.**